- తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారి దర్శనం
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు
- ముస్తాబైన బాసర సరస్వతీ ఆలయం
- భారీగా తరలిరానున్న భక్తులు
- గోదావరిలో పుష్కలంగా నీరు

దేవీ పూజకు వేళాయే..

సరస్వతీ అమ్మవారు

15 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

బాసర, అక్టోబర్ 12 : దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీజ్ఞాన సరస్వతీ అమ్మవారి ఉత్సవాలు అక్టోబరు 15వ తేదీ ఆదివారం నుంచి 23వ తేదీ సోమవారం వరకు జరుగనున్నాయి. తొమ్మిది రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సరస్వతీ దేవికి పూజారులు విశేష పూజలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. యేటా నిర్వహించే ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, తాగునీరు, ప్రసాద వితరణ సౌకర్యాలు కల్పించనున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వైద్య, పోలీసు, ఆలయ అధికారులు సేవలందిస్తారు. గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. మహారాష్ట్రలోని నాందెడ్ జిల్లాకు చెందిన జగదీష్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చి భక్తులకు ఉచితంగా అన్నదానం చేయనున్నారు. ఆలయంలో భక్తిపరమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు సేవలు అందించనున్నట్లు ఆలయ ఈవో విజయరామారావు సూచించారు.

ముస్తాబైన ఆలయం

సరస్వతీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను సరస్వతీ ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ గోపురాలకు ప్రత్యేక పూలతో అలంకరించారు. రాత్రివేళలో ఆలయం విద్యుత్ కాంతుల నడుమ మెరిసి పోతోంది. ఆలయంతో పాటు వ్యాసమహర్షి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు.

ఉత్సవాల ప్రారంభం రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఉత్సవాలు ప్రారంభమయ్యే రోజు ఆదివారం వేకువ జామున సరస్వతీ అమ్మవారిని అభిషేకం చేసిన తరువాత మంత్రపుష్పాలతో పూజలకు శ్రీకారం చుడతారు. ఉదయం తొమ్మిది క్షేత్రపూజ, కళశ పూజ, విజ్ఞేశ్వర పూజ, సుహాసిని పూజ, శ్రీ సరస్వతీ సహస్రనామం, లలిత సహస్ర నామం, కుంకుమార్చన పూజలు చేయనున్నారు. సాయంత్రం 6.30 గంటల నుంచి దేవిచతుష్షష్టి పూజలను వేద పండితులు నిర్వహించనున్నారు. అమ్మవారికి అభిషేకం ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు మాత్రమే చేసి అనంతరం చివరి రోజైన మహార్నవమి రోజున మాత్రమే అమ్మవార్లకు అభిషేకం నిర్వహించనున్నారు.

అమ్మవారి రూపాలు

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శైలపుత్రి, రెండో రోజు బ్రహ్మచారిణి, మూడో రోజు చంద్రాగంట, నాల్గో రోజు కుష్మాండ దేవి, ఐదో రోజు స్కందమాత, ఆరో రోజు కాత్యాయని, ఏడో రోజు కాలరాత్రి, ఎనిమిదో రోజు మహాగౌరి, తొమ్మిదో రోజు సిద్ధి దాత్రి రూపాల్లో దర్శనం ఇవ్వనున్నారు.

నదిలో పుష్కలంగా నీరు

ఈయేడు వర్షాలు సమృద్ధిగా కురవడంతో బాసర వద్ద గోదావరి నది నిండుకుండను తలపిస్తున్నది. బాసరకు వచ్చే భక్తులకు గోదావరిలో పుణ్యస్నానాలు చేసేందుకు నది ఒడ్డున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నది వద్ద గజ ఈతగాళ్లను కూడా ఏర్పాటు చేశారు.

భారీ బందోబస్తు

ఉత్సవాల్లో భాగంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించనున్నారు. ముధోల్ సీఐ మినోద్‌రెడ్డి, బాసర ఎస్ఐ గణేశ్, వంద మందికి పైగా పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాట్లను ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించనున్నారు.

భక్తుల దర్శనానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లు

- ఇటీవల పర్యటించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు
- మరిన్ని పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సర్కారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే మరోసారి బిప్ సుమన్‌ను గెలిపిస్తాయంటున్న విశ్లేషకులు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

ఇవ్వటికే రూ. వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

ప్రగతికి కేరాఫ్ చెన్నూర్

చెన్నూర్, అక్టోబర్ 12 :చెన్నూర్ ప్రగతికి కేరాఫ్‌గా నిలుస్తున్నది. ఇప్పటికే వేలాది కోట్లతో అనేక కార్యక్రమాలు చేపట్టగా ఆదర్శంగా నిలుస్తుండగా, ఇటీవల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు వేర్వేరుగా పర్యటించి పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది. అక్టోబర్ 1న మందమర్రి మండలంలోని సండ్రోస్‌పల్లిలో రూ. 500 కోట్లతో నిర్మించే ఆయిల్‌పాం ఫ్యాక్టరీకి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మందమర్రి పట్టణంలో రూ.కోటితో నిర్మించిన కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో రూ. 2 కోట్లతో నిర్మించిన సమ్మక్క-సారలమ్మ మహిళా భవనాన్ని ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో రూ. 5 లక్షలతో నిర్మించిన బతుకమ్మ గ్రౌండ్‌ను ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో రూ 29.68కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో రూ. 3.30 కోట్లతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో 13 వేల గృహాలకు తాగునీరు అందించేందుకు రూ. 40 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా మంజూరు చేసిన రూ. 25 కోట్లు, మున్సిపల్‌శాఖ ద్వారా మంజూరైన రూ.20 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మందమర్రి-రామకృష్ణాపూర్ పట్టణాల మధ్యలో కాకతీనగర్ వద్ద పాలవాగుపై రూ. 8 కోట్లతో నిర్మించే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలో రూ 15.65 కోట్లతో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలోని గాంధారి మైసమ్మ వద్ద తొలివిడుత రూ. 18కోట్లతో 250 ఎకరాల్లో నిర్మించే కేసీఆర్ అర్బన్ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అభ్యర్థన మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అక్టోబర్ 7న చెన్నూర్ పట్టణంలో పర్యటించారు. చెన్నూర్ పట్టణంలో రూ. 10కోట్లతో కొత్తగా నిర్మించిన 50 పడకల దవాఖాన నూతన భవనాన్ని ప్రారంభించారు. పట్టణంలో రూ. 2కోట్లతో నూతనంగా నిర్మించే అధునాతన ధోబీఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చెన్నూర్ మండలంలోని సుద్దాల వాగుపై రూ. 15కోట్లతో నిర్మించిన వంతెనను ప్రారంభించారు. రూ. 50ల క్షలతో చేపట్టే మినీ స్టేడియం అభివృద్ధి పనులకు, రూ. 3కోట్లతో చేపట్టే డబుల్‌బెడ్ రూం ఇండ్ల ఆదనపు పనులకు, రూ. 25లక్షలతో మధురపు పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్మించే మరుగు దొడ్ల నిర్మాణం పనులకు, రూ 4.50 కోట్లతో చేపట్టే అనంతయ్య కుంట మినీ ట్యాంకు బండ్ నిర్మాణానికి, రూ. 2కోట్లతో కుమ్మరిబొగుడ, బొక్కలకుంట వాడల్లో నిర్మించే రెండు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు, రూ. 65 లక్షలతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే కబ్రస్తాన్ ప్రహరీ నిర్మాణానికి, రూ కోటితో పట్టణంలో 10వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 10 లక్షలతో 10వ వార్డులో సీతారం తోట నుంచి ఆర్టీసీ బస్‌డిపో వరకు రోడ్డు నిర్మాణానికి, రూ.50 లక్షలో చేపట్టే వేంకటేశ్వరస్వామి ఆలయం పనులకు, రూ.కోటితో చేపట్టే అంబేద్కర్ భవనం పనులకు, రూ.50 లక్షలతో నిర్మించే మిషన్ భగీరథ కార్యాలయం పనులకు, రూ 1.90 కోట్లతో 7వ వార్డులో చేపట్టే అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం పనులకు, రూ 50 లక్షతో 13వ వార్డులో చేపట్టే అంతర్గత రహదారుల నిర్మాణానికి, రూ. 35 లక్షలతో 2,9 వార్డుల్లో చేపట్టే మురుగు కాలువల నిర్మాణం, రూ. 20 లక్షలతో 4వ వార్డులో చేపట్టే డబుల్‌బెడ్ రూం ఇండ్ల అదనపు పనులకు, రూ. 25లక్షలతో మధుసూదన్ పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్మించే మరుగు దొడ్ల నిర్మాణం పనులకు, రూ 4.50 కోట్లతో చేపట్టే అనంతయ్య కుంట మినీ ట్యాంకు బండ్ నిర్మాణానికి, రూ. 2కోట్లతో కుమ్మరిబొగుడ, బొక్కలకుంట వాడల్లో నిర్మించే రెండు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు, రూ. 65 లక్షలతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హైమాస్ట్ లైట్ల ఏర్పాటు పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే కబ్రస్తాన్ ప్రహరీ నిర్మాణానికి, రూ కోటితో పట్టణంలో 10వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 10 లక్షలతో 10వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 20 లక్షలతో 4వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 50 లక్షలతో 14వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 25 లక్షలతో 1వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 25 లక్షలతో 9వ వార్డులో చేపట్టే రోడ్డు నిర్మాణం, రూ. 40 లక్షలతో కస్తూర్బా పాఠశాల వరకు నిర్మించే రోడ్డు నిర్మాణం, రూ. 1.50 కోట్లతో విద్యుత్ కార్యాలయం వద్ద నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 28కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో పట్టణంలో చేపట్టే పలు అభివృద్ధి పనులను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. అక్టోబర్ 4న చెన్నూర్ రెసిన్యో డివిజన్‌లో పాటు అస్సాద్, పారుపల్లి రెండు కొత్త మండలాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కూడా నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అక్టోబర్ 5న చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాట్స్ వైస్ఛైర్మన్ అంజనీయ గౌడ్‌తో కలసి యువతకు 23క్రీడా సామాగ్రి గల 178 క్రీడా కిట్లను పంపిణీ చేశారు. అక్టోబర్ 6న మందమర్రి పట్టణంలోని రామాలయం ఏరియా వద్ద రూ 4.09 కోట్లతో సింగరేణి ఏరియాలోని 1,2, 3వ జోన్ల పరిధిలో గల బీటీ రోడ్ల పనులకు భూమి చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ఏరియాలో రూ 3.78 కోట్లతో నిర్మించే బీటీ రోడ్ల పనులకు భూమి చేశారు. మందమర్రి పట్టణంలోని ఫిల్టర్ బెడ్ ఏరియాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే (పౌష్టికాహారం) సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. మందమర్రి, క్యాతనపల్లి పట్టణాల్లో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం యువకులకు కేసీఆర్ క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. సెప్టెంబర్ 4న మందమర్రి పట్టణంలోని 11వ వార్డులో రూ 1.50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. మందమర్రి పట్టణంలో 11వ వార్డులో నిర్మించే పోచమ్మ తల్లి ఆలయానికి భూమి పూజ చేశారు. సెప్టెంబర్ 17న రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో శ్రీనివాస గార్డెన్ నుంచి గాంధారి మైసమ్మ ఆలయం వరకు రూ. 22కోట్లతో మూడు కిలోమీటర్ల మేర నూతనంగా నిర్మించనున్న నాలుగు లేన్ల ప్రధాన రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేతకాని, ఎమ్మెల్సీ దండె విఠల్ పాల్గొన్నారు. కాగా, చెన్నూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే విప్ బాల్క సుమన్‌ను మరోసారి గెలిపిస్తాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటుండగా, బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ కనిపిస్తున్నది.

చెన్నూర్ పట్టణంలో రూ.10 కోట్లతో నిర్మించిన 50 పడకల దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

మందమర్రి మండలంలో రూ.500 కోట్లతో నిర్మించే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి శంఖుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్

కాంగ్రెస్‌లో గడబిడ

- హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎదుట ధర్నాలు..
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో బయటపడుతున్న లుకలుకలు
- వేరే వారికి టికెట్ ఇస్తే మద్దతిచ్చేది లేదని తేల్చి చెబుతున్న సొంత పార్టీ నేతలు

హస్తం పార్టీలో ముదురుతున్న టికెట్ల పంచాయితీ

మంచిర్యాల, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరికి టికెట్ ఇస్తారు..? ముందు నుంచి పని చేసిన నన్ను కాదని, ఈ మధ్య వచ్చిన వారికి ఇవ్వడానికి వీల్లేదు. నా కాకుండా ఎవరికి టికెట్ ఇచ్చినా సపోర్ట్ చేసేదే లేదు. నాకు టికెట్ ఇవ్వకపోయినా పర్లేదు, పక్కనోడికి కూడా ఇవ్వొద్దు. నిన్ను, మొన్నటి దాకా టికెట్ నాకంటే నాకు వస్తోందని గప్పాలు కొట్టుకొని తిరిగిన కాంగ్రెస్ నాయకుల ప్రస్తుత పరిస్థితి ఇది. మరో 50 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ ముగియనున్నా.. ఇప్పటికీ ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. కలిసికట్టుగా ఉండి పార్టీ కోసం పని చేయాల్సిన కీలక సమయంలో కాంగ్రెస్ పార్టీలో బిభేదాలు ముదురుతున్నాయి. మా నియోజకవర్గంలో ఫలానా వ్యక్తికి టికెట్ ఇవ్వొద్దంటూ హైదరాబాద్‌కు పోయి ఏకంగా గాంధీభవన్ ముందే ధర్నాలకు దిగుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు తీవ్రమైంది. మొన్నటికి మొన్న ఆదిలాబాద్ నియోజకవర్గ టికెట్ కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వొద్దంటూ ప్రస్తుత వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు గాంధీ భవన్ ఎదుట నిరసనకు దిగారు. అది మరవక ముందే బుధవారం ఆసిఫాబాద్ నియోజకవర్గంలో శ్యాం నాయక్‌కు టికెట్ ఇవ్వొద్దంటూ ప్రస్తుత్తి వర్గం ధర్నాకు దిగింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనే కాదు దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఏం చేయాలో తెలియక కింది స్థాయి కార్యకర్తలు, నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

ఎవరికి వారే.. యమునా తీరే..

కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఎవరికి వారే.. టికెట్ తమకే వస్తోందంటే తమకే వస్తోందని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ రోజు ఒక నాయకుడు పర్యటించిన దగ్గరకు తెల్లారి మరో నాయకుడు అదే పార్టీ కండువా వేసుకొని వెళ్తున్నాడు. కాంగ్రెస్ కొంత బలంగా ఉన్న నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ సీనియర్ లీడర్ల మధ్య ఉన్న గొడవలే కింది స్థాయి నాయకుల్లోనూ ఉంటున్నాయి. మంచిర్యాల జిల్లాలో సీనియర్ నేత ప్రస్తుత మంచిర్యాల నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్న నేతపై బెల్లంపల్లి నుంచి పోటీలో ఉన్న మరో సీనియర్ లీడర్ చెక్ బౌన్స్ కేసు వేశారు. అంతకు ముందు సదరు మంచిర్యాల నేత బెల్లంపల్లి, చెన్నూర్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ నియోజకవర్గాల్లోనూ తాను చెప్పిన వారికే టికెట్లు అంటూ ప్రత్యేక వర్గాన్ని ప్రోత్సహించారు. అధిష్టానం నుంచి ఓ పోస్టు వచ్చాక తాను ప్రోత్సహించిన వర్గాలను ఆయనే దూరం పెడుతున్నారు. దీంతో ఆ యా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణంగా మారింది. పట్టించుకునే నాథుడు లేక ఎవరికి టికెట్ ఇస్తారో తెలియక.. బీఆర్ఎస్ పార్టీ మూకుమ్మడిగా తట్టుకోలేక కాంగ్రెస్ లీడర్లు గడప దాటి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. మంచిర్యాల టికెట్ ఆ సీనియర్‌కే ఇస్తే బీసీలకు టికెట్ ఇస్తారనో ఆశతో ఆ పార్టీలో చేరిన ఓ బీసీ నాయకుడు(ఈయనో డాక్టర్) సహా ముందు నుంచి పార్టీనే పట్టువదలని 'ప్రతాప'రుద్రుడిలా పట్టుకొని ఉన్న మరో సీనియర్ ఆయనకు సహకరించే పరిస్థితి లేదు. చెన్నూర్ నియోజకవర్గంలో ఇటీవలే బీఆర్ఎస్ నుంచి రెండోసారి కాంగ్రెస్‌లో వచ్చిన నేతకు టికెట్ ఇస్తారనే ప్రచారం ఊపందుకోవడంతో ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి టికెట్ వస్తోందని చెప్పుకు తిరిగిన ఓ డాక్టర్ సహా మంచిర్యాల సీనియర్ లీడర్ వర్గం, మరో మహిళ లీడర్ కినుక వహిస్తున్నారు. ముందు నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న తమను కాదని ఆయనకు టికెట్ ఇస్తే సహకరించేది లేదని, అవసరమైతే ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగుతామని సన్నిహితులతో చెబుతున్నారు. బెల్లంపల్లి, కాగజ్‌నగర్, బోథ్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో ఎవరికి వారు తమకే టికెట్ వస్తుందంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. ఎవరికి టికెట్ ఇచ్చిన మిగిలిన వారు సహకరిస్తారా లేదా అన్నది సందేహంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయా లీడర్లను నమ్ముకొని పని చేసి కింది స్థాయి నాయకులు ఏం చేయాలో అయోమయంలో పడిపోతున్నారు.

గాంధీభవన్ ముందు కాంగ్రెస్ నాయకుల నిరసన

టికెట్ వచ్చాక అసలు కొట్లాట..

కాంగ్రెస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో టికెట్లు కన్ఫమ్ చేశాక.. అసలు కొట్లాట మొదలు కానుంది. టికెట్ ఆశిస్తున్న వారిలో ఏ ఒక్కరు కూడా పార్టీకి పని చేయకపోవచ్చు. స్వతంత్రంగా పోటీ చేయడమా లేదా అధికార పార్టీలోనే, ఇతర పార్టీలోనే చేరటమా ఏక్కగా జరుగుతుంది. ఇప్పటికే కొందరు నాయకులు ఇతర పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఏదో ఒక గుర్తు కోసం తహతహలాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలం ఎదురుకానుంది. కష్టపడి టికెట్ తెచ్చుకున్న సొంత పార్టీ నాయకుల సపోర్ట్ లేకుండా పని చేయడం చాలా కష్టం కానుంది. బలంగా ఉన్న ఒకటి, రెండు నియోజకవర్గాల్లోనూ ఆ పార్టీపై ఈ టికెట్ల పంచాయతీ, అసంతృప్తి, అసమ్మతి తీవ్రమైన ప్రభావం చూపనుంది.

1. 'భువన విజయం' ఎవరి ఆస్థానం?
2. సౌరవ్యవస్థలో అప్తరాయిడ్లు ఏయే గ్రహాల మధ్య ఉన్నాయి?
3. ఇత్తడి.. ఏయే లోహాల సమ్మేళనం?

ధర్మాదం గ్రామంలో ఈశ్వరప్ప అనే పెద్ద రైతు ఉండేవాడు. తన భూమిలో మంచి దిగుబడిని ఇచ్చే పంటను పండించే వాడు. గ్రామంలో తెలివైన రైతుగా గర్తింపు తెచ్చుకున్నాడు. దాంతో అతనిలో గర్వం పెరిగిపోయింది. తనకంటే ఎక్కువ దిగుబడి సాధించడం ఎవరితరమూ కాదని ప్రగల్భాలు పలికేవాడు. మిగతా రైతులను చిన్నచూపు చూసేవాడు. అంతేకాదు, తోటి రైతులు ఎవరైనా సహాయం కోసం తన దగ్గరకి వస్తే.. వారిని సూటిపోటి మాటలతో బాధించే వాడు. అంతేకాకుండా చెరువు నుంచి వచ్చే నీటిని ఇతరుల పొలాల్లోకి వెళ్లకుండా చేసేవాడు. ఇలా ఉండగా.. ఈశ్వరప్ప ఒకరోజు అర్ధరాత్రి తన పొలం దగ్గర కాపలా ఉన్నాడు. ఆ సమయంలో అతణ్ని ఓ తాచుపాము కాటేసింది. కాసేపట్లోనే నోటి నుంచి నురుగులు కక్కుకుంటూ కిందపడి పోయాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పక్కపొలం రైతు జరిగినదంతా గమనించాడు. కేకవేసి ఇంకొంతమంది రైతులను పిలిచాడు. అంతా కలిసి హుటాహుటిన ఈశ్వరప్పను దగ్గర్లోని దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందించారు. సరైన సమయంలో తీసుకొచ్చారనీ, ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. స్పృహలోకి వచ్చిన ఈశ్వరప్ప.. తనను కాపాడిన రైతులకు కృతజ్ఞతలు చెప్పాడు. ''మీరు చిన్నరైతులని మిమ్మల్ని ఈసడించుకున్నాను. అమేవీ మనసులో పెట్టుకోకుండా నాకు ప్రాణభిక్ష పెట్టారు. ఈ మేలు ఎప్పటికీ మరువలేను!'' అంటూ వారికి చేతులెత్తి నమస్కరించాడు. అప్పటి నుంచి ఈశ్వరప్ప ఊరివాళ్లందరితో కలిసి మెలిసి ఉండసాగాడు. వ్యవసాయంలో రైతులకు తగిన సలహాలు ఇవ్వసాగాడు.

నీతి: ఎంత గొప్పవారు అయినా.. గర్వం పనికిరాదు.

• యాదవరం చంద్రకాంత్ గౌడ్

ఒకచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి



పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

ఖాళీలు పూరించండి

_at _lbow

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

చదవండి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everybody

Ex : Body

చెప్పండి

కళ్లకు రెప్పలు ఉన్నట్టే.. పనికి విశ్రాంతి ఉండాలి.

• రవీంద్రనాథ్ ఠాగూర్

కథ

ఒంగ్ ట్విస్టర్స్

Cooks cook cupcakes quickly.

పాడండి

పాట : ఖైరుంనీసా బేగం
బాణీ : ఖైరుంనీసా బేగం
రాగం : ఖైరుంనీసా బేగం

రైమ్ టైమ్



Hot cross buns!
Hot cross buns!
One a penny,
two a penny,
Hot cross buns!
If you have no
daughters,
Give them to
your sons!
One a penny,
two a penny,
Hot cross buns!